జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా ధ్యేయం

సంపుటి : 01 సంచిక : 216, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -01 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

# వర్మ పై పోలీసుల సీరియస్!



హైదరాబాద్ : డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ పై పోలీసులు సీరియస్ గా ఉన్నారు. గత వారం రోజులుగా ఆయనకోసం గాలింపు చేస్తుంటే. .ఆయన మాత్రం హ్యాపీగా పలు ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇవ్వడం పై సీరియస్ అవుతున్నారు. చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లపై ఈ ఏడాది మార్చిలో మిగతా..2లో

# ఐదో రోజూ అదే సీన్ : సోమవారానికి లోక్ సభ వాయిదా



న్యూఢిల్లీ : అదానీ వ్యవహారం పార్లమెంటు ఉభయ సభలనూ కుదిపేస్తోంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచీ అదానీ వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ విపక్షాలు సభా కార్య క్రమాలకు అడ్డుపడుతూ నినాదాలు చేస్తుండటంతో సభలో వాయిదాల పర్వం సాగుతోంది. ఐదు రోజులుగా సభ ఎలాంటి కార్యకలాపాలూ లేకుం డానే వాయిదా పడుతూ వస్తున్నది.

# కాకినాడ పోర్టులో టీడీపీ ఎమ్మెల్యేపై పవన్ ఆగ్రహం



కాకినాడ నగరం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. అక్కడ షిప్ లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా గత కొద్ది రోజులుగా కాకినాడగా జరుగుతుంది. వైసీపీ హయాంలో కూడా ఇదేరకమైన ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో కాకినాడ పట్టణ ఎమ్మెల్యే ద్వారంపూడి మిగతా..2లో

# లగచర్ల భూసేకరణ రద్దు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన లగచర్ల భూ వివాదంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లగచర్లలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ప్రజల అభీష్టం మేరకు లగచర్లలో భూసేకరణ ప్రకటన వెనక్కి తీసుకున్నట్టు ప్రభుత్వం చెప్పింది. దీని కోసం ఇచ్చిన నోటిఫికేషన్ వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. లగచర్లకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకుంది. 580 మంది రైతుల నుంచి ఈ భూమిని సేకరించాలని 2024, ఆగస్టు 1న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటీఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసం హరించుకుంది. మరోవైపు ఈనిర్ణయం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉన్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నిన్న దిలావర్పూర్ ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేత నేడు లగచర్లలో భూసేకరణ మిగతా..2లో

# స్మగ్లింగ్ హబ్‌గా కాకినాడ పోర్టు





కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు
అధికారుల నిర్లక్ష్యంతో దేశభద్రతకు తీవ్ర ముప్పు
మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్‌డౌన్ చేస్తాం
పీడీఎస్ బియ్యంతో ఉన్న షిప్ సీజ్ చేయండి
ప్రతిసారీ ప్రజా ప్రతినిధులు వచ్చి ఆపాలా..?
కాకినాడ పోర్టును స్మగ్లింగ్ హబ్ గా మార్చేశారు
పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యం పరిశీలన
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

కాకినాడ: కాకినాడ యాంకరేజ్ పోర్టులో రేషన్ బియ్యంతో పట్టుబడిన స్టెల్లా ఎల్ నౌక వద్దకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రితో నాదెండ్ల మనోహర్‌తో కలిసి ప్రత్యేక బోట్‌లో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "కాకినాడ పోర్టు అంటే స్మగ్లర్లకు స్వర్గధామంగా మారిపోయింది. బియ్యం అక్రమ రవాణాపై కఠినంగా మిగతా..2లో

రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టం. మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్ డౌన్ చేస్తాం. రేషన్ బియ్యం పేదప్రజలకు మాత్రమే అందాలి. ప్రైవేట్ పోర్టు అయితే ఏదైనా చేయవచ్చు అనుకుంటున్నారేమో? కూటమి పాలనలో అటువంటివి కుదరవు. నేను వస్తున్నాను అంటే ఎస్పీ సెలవు మీద వెళ్లిపోయారు. రేషన్ బియ్యం ఒక్కటే ఇక్కడ స్మగ్లింగ్ జరుగుతుందో... ఇంకేదైనా జరుగుతున్నాయో ఎవరికి తెలుసు? ఇక్కడ నుంచి ఎంత గంజాయ్ బయటకు వెళ్తుందో ఎవరికి తెలుసు? అక్రమార్కులపై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా దృష్టి సారించాలి. షిప్ సీజ్ చేసి... దీని వెనుక ఉన్నదెవరు నివేదిక ఇవ్వాల"ని అధికారులనుడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.



2లో

# జగన్‌మోహన్ రెడ్డి గారూ.. బైబిల్ మీద ప్రమాణం చేయండి : షర్మిల

విజయవాడ : అదానీ వ్యవహారం ఏపీలో రాజకీయ మంటలు రాజేస్తోంది. గురువారం జగన్ అదానీ ఇష్యూ గురించి క్లారిటీ ఇవ్వగా.. తాజాగా జగన్ సోదరి షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. అదానీ వల్ల లబ్ధి జరగలేదా అని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పడంలో జగన్‌కు ఆస్కార్ అవార్డ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని.. ఆయన సోదరి షర్మిల సెటైర్లు వేశారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.'2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా? అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా?' అని షర్మిల ప్రశ్నించారు.

# గ్రామాలను ఖచ్చితంగా నెలలో ఒకసారి విజిట్

సైకిల్ తొక్కడం.. ఇక రాజకీయ భవిష్యత్



విజయవాడ : టీడీపీలో సీనియర్ నేతలందరూ దాదాపు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లే కనపడుతుంది. పార్టీలోనూ, నియోజవర్గాల్లోనూ వారు పట్టు కోల్పోవడంతో పాటు నేటి తరంతో వారు పరుగులు తీయలేరని, పాత పద్ధతుల నుంచి బయట పడటక పోవడంతో చంద్రబాబు నాయుడు సీనియర్ నేతలను మొన్నటి ఎన్నికల్లోనే పక్కన పెట్టారు. కొందరు నేతలు తాము స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి పక్కకు తప్పుకోగా, మరికొందరిని చంద్రబాబు కావాలనే తప్పించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు చేయించిన సర్వేల్లో వీరికి ప్రజల నుంచి సరైన మద్దతు లభించకపోవడమూ కారణమే.



2లో

# మోదీ ముందు సిద్ధరామయ్య చేసిన 4 డిమాండ్లు

మోదీని కలిసిన సిద్ధరామయ్య..

న్యూఢిల్లీ : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఖీఅక్ష్రనెయటవని న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు, ఇద్దరు నేతలు క్రాఫ్ట్ గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, కర్ణాటకలోని ముఖ్యమైన సమస్యలపై చర్చించి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మోదీని అభ్యర్థించారు. కర్ణాటకలో గ్రాంట్లు, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి మోదీ డిమాండ్ చేశారు. నాబార్డు సాయం తగ్గించడాన్ని సరిచేయాలి. కర్ణాటకలోని మహదాయి మిగతా..2లో

# ఐక్యత లేకపోవడం వల్లే ఓటమి..

- అఖిల సమావేశంలో ఖర్గే కీలక వ్యాఖ్యలు
- ఎన్నికల్లో పోటీ చేసే పద్ధతులు మారిపోయాయి



న్యూఢిల్లీ :ఎన్నికల ఫలితాల నుంచి నేర్చుకుని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. శుక్రవారం అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పార్టీ సీనియర్ నేతలు చర్చించారు. ఈ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ.. జవాబుదారీతనం సరిదిద్దాలి, లోపాలను తొలగించాలి. మూడు రాష్ట్రాల ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదన్నారు.పార్టీలో విభేదాలపై కాంగ్రెస్ నేతలు మేధోమథనం చేశారు. దీని వల్ల పార్టీకి నష్టం వాటిల్లిందని ఆయన అభిప్రాయపడ్డారు. సొంత పార్టీ నేతలపై ఐక్యత, వాక్చాతుర్యం లేకపోవడం వల్ల చాలా నష్టం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

## పవన్ స్కెచ్ మారనుందా?

# అదే జరిగితే?



వివరాలు 2లో..

సినీరంగంలో వెలిగిపోయినట్లుగా రాజకీయ రంగంలోనూ 2024 ఎన్నికల తర్వాత ఆయన పవర్ స్టార్ అయ్యారు

అమరావతి : జనసేన అధినేత పవన్ కల్యాణ పూర్తి ఫామ్ లో ఉన్నాడు. సినీరంగంలో వెలిగిపోయినట్లుగా రాజకీయ రంగంలోనూ 2024 ఎన్నికల తర్వాత ఆయన పవర్ స్టార్ అయ్యారు. పవర్ కావాలంటే పవన్ వెంట ఉండాలన్న నినాదాన్ని ఆయన వెంట పెట్టుకుని తిరుగుతున్నారు. ఇది ఆయనకు వెన్నంటి ఉన్న కాపు సామాజికవర్గం కావచ్చు. అభిమానులు కావచ్చు. ఆయనకు జనంలో ఉన్న క్రేజ్ కావచ్చు. పవన్ కల్యాణ్ పక్కన ఉంటే చాలు గెలుపు తథ్యమన్న భావన రాజకీయపార్టీల్లో నెలకొంది. పవన్ కల్యాణ్ ను వదులుకునేందుకు బహుశ కూటమిలోని ఏ పార్టీ సిద్ధంగా లేదు. పది కాలాల పాటు అధికారంలో ఉండాలంటే పవన్ సహకారం అవసరమన్న నమ్మకంలో నేతలున్నారు.అదే సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా పవన్ కల్యాణ్ కు అన్ని విధాలుగా గౌరవం ఇస్తున్నారు. గుర్తింపు ఇస్తున్నారు. ఆయన అడిగింది అడిగినట్లు చేస్తున్నారు.

## కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉండొచ్చు...

# పరిశ్రమల కోసం భూసేకరణ చేయవద్దా?

**పరిశ్రమ కోసం 1,300 ఎకరాలు సేకరించవద్దా? అని నిలదీత రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్న సీఎం బూర్గుల తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డకు సీఎంగా అవకాశం వచ్చిందన్న రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉందని, కానీ పరిశ్రమల కోసం 1,300 ఎకరాల భూమి మాత్రం సేకరించవద్దా? అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దని పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన 'రైతు పండుగ' సభలో సీఎం ప్రసంగించారు. డెబ్బై ఏళ్ల తర్వాత వచ్చిన అవకాశాన్ని పోగొట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఇప్పటి వరకు 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. నవంబర్ 29వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందని, సరిగ్గా ఏడాది క్రితం ప్రజాప్రభుత్వం కోసం ఉత్సాహంగా ఓట్లేశారన్నారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కానీ తమ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చి వరి రైతులకు పండుగను తెచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లు కాకముందే కూలిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వేటినీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. "గతంలో ఎవరూ భూసేకరణ చేయలేదా? ప్రాజెక్టులు కట్టలేదా? పరిశ్రమలు తీసుకురాలేదా? నా జిల్లాకు పరిశ్రమ రావాలని నేను భావించాను. చెప్పుడు మాటలు విని లగచర్ల ప్రజలు కేసుల్లో ఇరుక్కున్నారు" అని వాపోయారు. జిల్లా అభివృద్ధికి భూసేకరణ చేయాలా? వద్దా? అని ప్రశ్నించారు. అధికారులను కొడితే శ్రీశైలం, నాగార్జున సాగర్ పూర్తయ్యేవా? అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చెప్పే మాయమాటలు విని అభివృద్ధిని అడ్డుకోవద్దని సూచించారు. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం మళ్లీ రాదన్నారు. కాబట్టి వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవద్దని సూచించారు.

జనం

ఆదివారం - 01 - డిసెంబర్ - 2024

# పవన్ స్కెచ్ మారనుందా?అదే జరిగితే?

మొదటి పేజి తరువాయి

తన వారిని కాదనుకుని మరీ పవన్ మాటను తీసిపక్కన పెట్టలేని పరిస్థితుల్లో చంద్రబాబు ఉన్నారు. వంద రోజులు పాలన సమావేశంలోనూ, ఇటీవల జరిగిన ఎమ్మెల్యేలతో జరిగిన భేటీలోనూ ఇదే కూటమితో వచ్చే ఎన్నికల్లో వెళతామని చంద్రబాబు చెప్పారంటే పవన్ వెంట ఉంటే విజయం తమ వెంటేనన్న ధీమాతో ఉన్నారు. పవన్ కల్యాణ్ కు పెద్దగా పదవీకాంక్ష లేదు. అధికార దాహం కూడా లేదని, అలాగే పాలనలో పెద్దగా జోక్యం చేసుకునే మనస్తత్వం కాదని, తన పని తాను చేసుకుబోయే వ్యక్తి కనుక ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరిందని టీడీపీ నేతలే అంగీకరిస్తున్నారు. ఇక కూటమిలోని మరొక పార్టీ బీజేపీ. బీజేపీ పవన్ కల్యాణ ను కేవలం ఆంధ్రప్రదేశ్ కు పరిమితం చేసి చూడటం లేదు. దక్షిణాది రాష్ట్రాలకు తమ పార్టీకి ముందు ముందు భవిష్యత్ నేతగా భావిస్తుంది. అందుకే పవన్ కల్యాణ కు బీజేపీ కేంద్ర నాయకత్వం అంత ప్రయారిటీ ఇస్తుంది. పవన్ తరచూ ఢిల్లీ వెళుతూ యన ప్రాతినిధ్యం వహించే శాఖకు మాత్రం నిధులు దండిగానే మంజూరు చేసుకుంటున్నారు. బీజేపీ అధినాయకత్వం కూడా పవన్ ను మచ్చిక చేసుకుంటుంది. మరో వైపు పవన్ కల్యాణ కూడా వ్యక్తిగతంగా బీజేపీ కంటే మోదీ, అమిత్ షాలకు వీరభక్తుడిగా నిలిచారు. వారిద్దరినీ అమితంగా ప్రేమించే పవన్ కల్యాణ వారిని వదులకుని వేరు కుంపటి పెట్టుకునే ప్రయత్నం చేయరన్నది అంతే వాస్తవం. అందుకే జమిలి ఎన్నికలు 2027 ఎన్నికల్లో జరుగుతాయిని ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే పవన్ కల్యాణ్ పంట పండినట్లే. ఎందుకంటే ముందు వచ్చిన ఎన్నికల్లో పవన్ కల్యాణ ఈసారి అత్యధిక స్థానాలను కూటమి పార్టీల నుంచి తెచ్చుకునే అవకాశముంది. మొన్నటి ఎన్నికల్లో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాలకే పరిమితమైన జనసేనాని ఈసారి మాత్రం అంతకు రెట్టింపు స్థానాలను కోరే అవకాశముంది. అందుకే జనసేనలోకి పార్టీ నేతలను చేర్చుకుంటున్నారని అంటున్నారు. టీడీపీ నుంచి కూడా పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని అంటున్నారు. కనీసం యాభై స్థానాలకు పైగానే ఈసారి పోటీచేయాలన్న ఉద్దేశ్యంతో ఆయన ఉన్నారని తెలిసింది. తాను కింగ్ మేకర్ గా మారాలన్నది పవన్ కల్యాణ్ వ్యూహంగా కనిపిస్తుంది. అందుకే పవన్ ఏం మాట్లాడకుండా తన పని తాను చేసుకుపోతున్నారు. అయితే ఇటీవల శాసనసభలో పదేళ్ల పాటు సీఎంగా చంద్రబాబు ఉండాలని చేసిన కామెంట్స్ కూడా వ్యూహాత్మకమేనని అంటున్నారు. ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు జమిలి ఎన్నికల తర్వాత చోటు చేసుకుంటాయన్న అభిప్రాయం మాత్రం బలంగా వినిపిస్తుంది.

# వర్మ పై పోలీసుల సీరియస్!

మొదటి పేజి తరువాయి

వ్యూహం సినిమా ప్రమోషన్ లో భాగంగా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారని టీడీపీ, జనసేన కార్యకర్తలు రామ్ గోపాల్ వర్మపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి.ఈ అయితే ఏడాది క్రితం తాను సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులకు సంబంధించి సంబంధం లేని వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదులు చేశారని%% దీనిపై కేసులు నమోదైన విషయాన్ని వర్మ చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ కేసులపై ఏపీ హైకోర్టు లో వర్మ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను డిసెంబర్ 2కు వాయిదా వేసింది. ఈ పిటిషన్ పై అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని ప్రభుత్వ న్యాయవాది కోరారు. దీంతో విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది.ఎక్స్ లో తాను చేసిన పోస్టులపై చట్టవిరుద్ధంగా కేసులు నమోదు చేస్తున్నారని.. ఈ పోస్టులపై కేసులు నమోదు చేయవద్దని ఆదేశించాలని రామ్ గోపాల్ వర్మ ఆ పిటిషన్ లో కోరారు. ఇప్పటివరకు నమోదైన కేసులను క్వాష్ చేయాలని కూడా ఆయన కోరారు. ఇదిలా ఉంటె రెండు రోజుల క్రితం ప్రకాశం జిల్లా నుంచి వర్మ కోసం వచ్చిన పోలీసులు ఐదు రోజులుగా హైదరాబాద్లోనే మకాం వేశారు. వర్మ కోసం వెతుకుతున్న ఆయన మాత్రం పోలీసులకు చిక్కకుండా పలు టీవీ చానెల్స్ కు ఇంటర్వ్యూ లు ఇస్తూ ఉండడం పోలీసుల్లో ఆగ్రహం నింపుతుంది.వర్మకు తాను చేసిన తప్పేమిటో బాగా తెలుసు. రెండు, మూడు టీవీ చానళ్లకు పిలిపించుకుని తనదైన సుత్తి చెప్పి కన్ ఫ్యూజ్ చేయవచ్చని అనుకుంటున్నారో.. లేక తనను అరెస్టు చేసి కొడతారని జాతీయ మీడియా చానళ్లన్నింటికీ ట్యాగ్ చేసి చెబితే.. పోలీసులు వెనక్కి తగ్గుతారని అనుకుంటున్నారో కానీ.. రోజు రోజుకు వర్మ.. మరింత కూరుకుపోతున్నారు.

## ఐదో రోజూ అదే సీన్ : సోమవారానికి లోక్ సభ వాయిదా

మొదటి పేజి తరువాయి

శుక్రవారం (నవంబర్ 29) కూడా లోక్ సభ వాయిదా పడింది.సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు అదానీ వ్యవహారం, యూపీలోని సంభాల్ లో చెలరేగిన హింసపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సభా కార్యక్రమాలను సాగనీయకుండా అడ్డుపడ్డాయి. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ సభ్యులు స్పీకర్ వెల్ లోకి దూసుకుపోయి నినాదాలు చేశారు. మిగిలిన వారు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయడంతో ఎవరేం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్పీకర్ సభను తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తరువాత కూడా పరిస్థితిలో ఎటువంటి మార్పూ లేకపోవడంతో స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితిలో సోమవారానికి వాయిదా పడింది.

## కాకినాడ పోర్టులో టీడీపీ ఎమ్మెల్యేపై పవన్ ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

చంద్రశేఖర్ పై ఆరోపణలు విపరీతంగా వచ్చాయి. ఎన్నికల ప్రచారంలోనూ పవన్ కల్యాణ్ దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. %ూణఎజు=ుxూజువీజుచీ ూణఎజు=ుxూజువీజుచీ% టీడీపీ ఎమ్మెల్యేపై... అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం రావడంతో పవన్ కల్యాణ్ కాకినాడ వచ్చి మరీ షిప్ లో సోదాలు నిర్వహించారు. కాకినాడ టీడీపీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పై ఆయన స్పాట్ లోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. 640 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకన్నారు. నౌకలోకి వెళ్లి మరీ దాడులు నిర్వహించిన పవన్ కల్యాణ్ టీడీపీ ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టు అధికారులపై కూడా పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

# లగచర్ల భూసేకరణ రదు

మొదటి పేజి తరువాయి

నోటిఫికేషన్ రద్దు అషామాషీగా చేసింది.. కాదనే టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షాల వద్ద ఉన్న అస్త్రాలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కొత్త ఎత్తుగడ వేసిందని అంటున్నారు. అయితే దీనిపై బీఆర్ఎస్ పార్టీ జాతీయ స్థాయిలో పోరుబాట పట్టింది. జాతీయ ఫోరమ్‌లకు ఫిర్యాదు చేసింది. వివిధ సంఘాలను ఇక్కడకు రప్పించి మరీ పరిస్థితి అంచనా వేయాలని సూచించింది. లగచర్ల బాధితులు, బీఆర్ఎస్ నేతల ఫిర్యాదులో జాతీయ సంఘాలు కూడా కదిలాయి. ఇక్కడకు వచ్చి బాధితుల గోడు విన్నాయి.కాగా, కాంగ్రెస్ సర్కార్ దుద్యాల మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో పార్మా క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే స్థానిక రైతులు పార్మా కంపెనీలకు భూమిని ఇచ్చేందుకు అంగీకరించలేదు. లగచర్లలో 632 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని ప్రభుత్వం భావించింది. 580 మంది రైతులు గిరిజనులు. వీరికి ఎకరం, అర ఎకరం భూమి మాత్రమే ఉంది. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో తమకు ఆరోగ్య సమస్యలు వస్తాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇది కూడా భూములు ఇచ్చేందుకు అడ్డంకిగా మారింది.ఇకపోతే..ఈ నెల 11న లగచర్లలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయసేకరణను నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సహా ఇతర అధికారులపై లగచర్ల గ్రామస్తులు దాడికి యత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటన నుంచి కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. ఈ క్రమంలోనే కడా అధికారి వెంకట్ రెడ్డిని స్థానికులు కొట్టారు. అడ్డుకున్న డీఎస్పీ పై కూడా స్థానికులు దాడికి చేశారు. ఈ ఘటనలో ఇప్పటికే పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# గ్రామాలను ఖచ్చితంగా నెలలో ఒకసారి విజిట్

మొదటి పేజి తరువాయి

ఈనాటి రాజకీయాల్లో నిత్యం ప్రజల్లో ఉండాలి. వివాహాలు, మరణాలకు ఒక్కటేంటి.. ఏ ఇంట్లో కార్యక్రమం జరిగినా ఎమ్మెల్యే ఖచ్చితంగా హాజరయ్యే పరిస్థితులున్నాయి. అలా మారిపోయింది. ఒకనాడు అలా కాదు. ముఖ్యమైన నేతల ఇళ్లకే ఎమ్మెల్యేలు వెళ్లేవారు. గ్రామాల్లోకి కూడా ఎన్నికలకు ముందు వెళ్లి అలా కనిపించి వచ్చే వారు. కానీ ఇప్పుడు అలా కాదు...గ్రామాలను ఖచ్చితంగా నెలలో ఒకసారి విజిట్ చేయాల్సిందే. అక్కడే వారితో కూర్చుని భోజనం చేయాల్సిందే. ఆరోజు అంతా ఆ గ్రామస్థులతో గడిపి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వాల్సి వస్తుంది. ప్రజలు ఎక్కువగా డిమాండ్ చేసే పరిస్థితి ఎక్కువగా ఉంది.పాత రాజకీయ పద్ధతులను ఈ పరిస్థితుల్లో వయసు మీద పడటం, పాత రాజకీయ పద్ధతులను వదులుకోకపోవడం, వాటినే పట్టుకుని వేలాడుతుండటంతో ప్రజల వారంటే ఒకరకమైన ఏహ్యాభావం ఏర్పడింది. దీంతో సీనియర్ నేతలు అధికార తెలుగుదేశం పార్టీలో కనిపించడం లేదు. అంతా యువరక్తంతో నిండిపోయింది. ఇది మంచిపరిణామమే అయినా కొన్ని సార్లు అనుభవం కూడా రాజకీయాలకు అవసరం అవుతుంది. ముఖ్యంగా యనమల రామకృష్ణుడు ఎమ్మెల్సీగా ఉన్నా ఆయన టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక కేఈ కుటుంబం కూడా దాదాపు పక్కకు తప్పుకుంది. ఆయన కుమారుడు శ్యాంబాబ్ మాత్రమే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. అశోక్ గజపతిరాజు వంటి సీనియర్ నేత కూడా ఏ పదవి లేకుండా విజయనగరంలో ఖాళీగా కూర్చున్నారు.రాయపాటి కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకుంది. రాయపాటి సాంబశివరావుకు కూడా వయసు మీరడంతో ఆయనకు ఎంపీ టిక్కెట్ కూడా చంద్రబాబు ఇవ్వలేదు. దీంతో ఆ కుటుంబం పాలిటిక్స్ నుంచి పూర్తిగా తప్పుకున్నట్లయింది. ఇక మాగుంట బాబు వంటి వారిని కూడా చంద్రబాబు పక్కన పెట్టారు. ఇలా అనేక మంది సీనియర్ నేతలు ఒకప్పుడు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పిన వారు ఇప్పుడు స్క్రీన్ మీద కనిపించకుండా పోయారు. వారిలో కొందరికే పెద్దల సభకు అవకాశం ఇచ్చేందుకు చంద్రబాబు రెడీ అవుతున్నారని తెలిసింది. కేబినెట్ లో కూడా యువరక్తానికే పెద్ద పీట వేయడంతో సీనియర్‌లకు ఇక సైకిల్ పార్టీలో కాలం చెల్లినట్లేనని అనుకోవాల్సిందే.

# స్మగ్లింగ్ హబ్‌గా కాకినాడ పోర్టు

మొదటి పేజి తరువాయి





వ్యవహరించాలి అని చెబుతున్నా క్షేత్ర స్థాయి అధికారులకి ఇంకా మెతగ్గా ఉంటున్నారు. స్మగింగ్ చేసేవాడు ఒక్క బియ్యంతో ఆగడు. మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలను కూడా స్మగ్లింగ్ చేస్తాడు. 'కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు. ఇక్కడ నుంచి ఇంత భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నార'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తీర ప్రాంతంలో అక్రమ రవాణా విషయంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందితే అది దేశ భద్రతకే భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 'పోర్టు నుంచి ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు... భవిష్యత్తులో పేలుడు పదార్థాలు, మత్తు పదార్దాలు అక్రమ రవాణా దిగుమతి కావని గ్యారంటీ ఏంటి? ఈ అక్రమ మార్గాల్లో కసబ్ వంటి ఉగ్రవాదులు వచ్చే ప్రమాదం ఉండదా?' అని అధికారులను నిలదీశారు. కాకినాడ పోర్టు నుంచి జరుగుతున్న అక్రమ రవాణా కార్యకలాపాలపై కేంద్రం, దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రాజకీయ ఒత్తిళ్లు అని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే అది దేశ భద్రతకే పెనుముప్పుగా మారుతుంది. కాకినాడ చుట్టు పక్కల చాలా జాతీయ సంస్థలు, పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నాయి. అక్రమ రవాణా మార్గాల్లో ప్రమాదకర శక్తులు వస్తే ఆయా సంస్థలు, కంపెనీల రక్షణకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితులు ఉంటే ఉగ్రవాదులను రెడ్ కార్పెట్ వేసి పిలిచినట్లే. ప్రతిసారీ ప్రజాప్రతినిధులు వస్తేనే బియ్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటారా..? రేషన్ బియ్యం మాఫియా వెనుక ఉన్న బోటు ఓనర్లు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులు, దీని వెనకున్న శక్తులపై కేసులు నమోదు చేయండి. దీని వెనుక ఉన్నది ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలి.కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమార్కులు స్మగ్లింగ్ చేస్తూ కోట్లు కూడబెడుతున్నారు.

# జగన్‌మోహన్ రెడ్డి గారూ..బైబిల్ మీద ప్రమాణం చేయండి : షర్మిల

మొదటి పేజి తరువాయి





'ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు? రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే.. ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు అబద్దం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి' అని షర్మిల ఛాలెంజ్ చేశారు.నిజమే.. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర. అదానీ కలవడం ఒక చరిత్ర. రూ.1750 కోట్లు నేరుగా ముఖ్యమంత్రికి ముడుపులు ఇవ్వడం చరిత్ర. ఎవడు కొనేందుకు ముందుకు రాని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్ర. గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర. ప్రజా అభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర. అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర. ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్ర.

ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర. భూగోళం అవినీతి పరుల జాబితాలో మీపేరు చేరడం మీకు పెద్ద చరిత్ర' అని ఎద్దేవా చేశారు.అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్‌లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్.. ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు మీరు కారా.. ఆ కుర్చీలో మీరు కాకుండా మిమ్మల్ని నడిపించే వాళ్లు కూర్చున్నారా..? ఇదేం ఆఫ్ బేస్ట్ నాలెడ్జ్? ఇదేం అహంకారపు తిరస్కరణ సమాధానం..? మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయి. సోలార్ పవర్ ఒప్పందాల్లో రూ.1750 కోట్లు ఏపీ చీఫ్ మినిస్టర్‌కి ఇచ్చారని తమ దర్యాప్తు లో కుండబద్దలు కొట్టాయి. ముడుములు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని ఓ వంద పేజీల రిపోర్ట్ కూడా ఇచ్చాయి. వివిధ సోర్స్‌ల నుంచి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించాం అని రిపోర్ట్‌లో స్పష్టంగా పేర్కొన్నాయి' అని షర్మిల స్పష్టం చేశారు.గత టీడీపీ ప్రభుత్వం ఎక్కువ ధరకు పీపీఎల్ చేసుకుందని, రూ.35వేల కోట్ల భారం వేసిందని చెప్పే మీరు.. అధికారంలోకి వచ్చాక గాడిదలు కాశారా ? టెండర్లు రద్దుతో ఎందుకు సరిపెట్టారు? ఎందుకు విచారణ జరిపించలేదు? లాంగ్ స్టాండ్ ఒప్పందాలతో నష్టమని తెలిసి అదానీకి 25 ఏళ్లు రాష్ట్రానికి తాకట్టు పెట్టినప్పుడే మీకెంత ముట్టాయో అర్థమవుతోంది. గంగవరం పోర్టును అడ్డికి పావుసేరు లెక్కన రూ.640 కోట్లకే అమ్మినప్పుడే మీ ముడుపుల బంధం ఏపాటితో తెలిసిపోయింది. రాష్ట్రాన్ని బ్లాంక్ చెక్కులా అదానీకి కట్టబెట్టినప్పుడే మీ వాటాల సంగతి తేలిపోయింది' అని విమర్శలు గుప్పించారు.'నిజంగా అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకుంటే, అదానీతో రహస్య ఒప్పందాలు జరగకుంటే, అమెరికా దర్యాప్తు సంస్థలు మీ మీద తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే, మీరు అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదు అని బైబిల్ మీద ప్రమాణం చేయండి. దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి గారు ఈ సవాల్‌ను స్వీకరించాలి' అని షర్మిల ట్వీట్ చేశారు.

# మోదీ ముందు సిద్ధరామయ్య చేసిన 4 డిమాండ్లు

మొదటి పేజి తరువాయి



నీటిపారుదల ప్రాజెక్టుకు గతంలో ప్రకటించిన విధంగా భద్రా అప్పర్‌బ్యాంకు ప్రాజెక్టుకు వెంటనే మంజూరు చేయాలి. కర్ణాటకలోని అన్ని ప్రధాన నగరాల అభివృద్ధికి గ్రాంట్లు అందించాలని మోదీని అభ్యర్థించారు. దీనిపై ప్రధాని కూడా స్పందించారు.1. స్వల్పకాలిక పంట రుణాల పంపిణీకి వీలుగా ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రానికి అందించే నాబార్డు సాయాన్ని తగ్గించినందున రాష్ట్ర రైతులు నష్టపోతున్నారు. 2023-24 సంవత్సరంలో రూ.5600 కోట్లు మంజూరయ్యాయి. 2024-25 సంవత్సరంలో రూ. 2,340 కోట్లు మంజూరయ్యాయి. దీని కారణంగా ప్రస్తుత సంవత్సరంలో నాబార్డ్ సహాయం 58% తగ్గింది. రాష్ట్రం అదనపు వడ్డీ రాయితీని అందించకపోతే, అది రాష్ట్ర వ్యవసాయ తరగతి ఆర్థిక వ్యయాన్ని తీవ్రంగా ప్రభావితం చేయడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా ప్రభావితం చేస్తుంది. కావున వెంటనే దీనిపై సమీక్షించి నాబార్డు సహాయాన్ని పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి పత్రం సమర్పించారు. స్వల్పకాలిక పంట రుణాలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర రైతులు ఆర్థిక శాఖకు విజ్ఞప్తి చేశారు.2. ముందుగా కోరినట్లుగా, కేంద్ర బడ్జెట్ 2023-24లో ఆమోదించబడిన భద్ర ఎగువ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి రూ. 5300 కోట్లు మంజూరు చేస్తామన్న కేంద్ర ఆర్థిక మంత్రి హామీ ఇంతవరకు నెరవేరలేదన్నారు. ర్యాపిడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రామ్ కింద సాయం అందించేందుకు క్యాబినెట్ నోట్ సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుత ప్రాజెక్టుకు త్వరలో ఆమోదం లభిస్తే, భద్ర ఎగువ బ్యాంకు ప్రాజెక్టు కింద మధ్య కర్ణాటక వ్యవసాయ భూమికి నీటిపారుదల సౌకర్యం కల్పించడం సులభతరం అవుతుంది. కాబట్టి వీలైనంత త్వరగా ఈ ప్రతిపాదనను ఆమోదించాలని మోదీని అభ్యర్థించారు.3. కర్నాటక వంటి శుష్క మండలానికి చెందిన రాష్ట్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని బలోపేతం చేయడం చాలా అవసరం. ఈ పనిని ఎక్కువగా రాష్ట్రం తన స్వంత వనరులతో నిర్వహిస్తోంది. అయితే, నీటి విద్యుత్ మంత్రిత్వ శాఖ , పర్యావరణ, అటవీ , వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిష్కారం మా ప్రణాళికలను ఆలస్యం చేసింది. కావేరీ నదిపై మేకేదాటు ప్రాజెక్టు, మహదాయి నదిపై కలసాబండూరి ప్రాజెక్టుపై తక్షణం దృష్టి సారించాలి.4. చివరగా, 15వ ఆర్థిక సంఘం కర్ణాటక రాష్ట్రానికి సరైన న్యాయం చేయడం లేదని మేము నిరంతరం ప్రస్తావిస్తూనే ఉన్నాము. పన్ను పంపిణీలో రాష్ట్ర వాటాను 1% తగ్గించాలన్న సిఫారసును ఆర్థిక శాఖ సరిదిద్దాలి. రాష్ట్రానికి కేటాయించిన లోటుకు పరిహారంగా రూ.5495 కోట్లు, పెరిఫెరల్ రింగ్ రోడ్లు, నీటి వనరుల పునరుద్ధరణకు రూ.6000 కోట్ల ప్రత్యేక గ్రాంట్ విడుదల చేయాలని ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసింది. కనీసం ఫైనాన్స్ కమిషన్ అయినా ఈ రెండు సిఫార్సులను ఆమోదించాల్సిన అవసరం ఉంది కాబట్టి మనం ఇంకా 15వ ఆర్థిక సంఘం కాలంలోనే ఉన్నామని, రాష్ట్రానికి అదనపు గ్రాంట్లు ఇచ్చేలా ఆర్థిక శాఖను ఆదేశించాలని కోరారు.

# ఐక్యత లేకపోవడం వల్లే ఓటమి..

మొదటి పేజి తరువాయి



ఒకరిపై ఒకరు ప్రకటనలు చేసుకోవడం మానేసి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడితే తప్ప ప్రత్యర్థులను ఎలా ఓడించగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను కచ్చితంగా పాటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు మన గెలుపు, పార్టీ ఓటమి మన ఓటమి అని అందరూ భావించాలన్నారు. పార్టీ బలంపైనే మా బలం ఉందన్నారు మల్లికార్జున్ ఖర్గే.ఈ సమావేశంలో ఈవీఎంలపై కూడా ప్రశ్నలు సంధించారు. ఈవీఎంలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయని ఖర్గే అన్నారు. దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడడం ఎన్నికల సంఘం రాజ్యాంగ బాధ్యతన్నారు. నాలుగు రాష్ట్రాల్లో రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ పనితీరు ఆశించిన స్థాయిలో లేదు. ఈ ఎన్నికల ఫలితం ఒక సందేశం. ఎన్నికల ఫలితాల నుండి మనం త్వరగా పాఠాలు నేర్చుకోవాలి, సంస్థాగత స్థాయిలో మన బలహీనతలు, లోపాలను పరిష్కరించుకోవాలన్నారు.ఎన్నికల సమయంలో వాతావరణం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందని ఖర్గే అన్నారు. కానీ కాంగ్రెస్‌కు అనుకూలంగా వాతావరణం ఉండడం వల్ల గెలుపు గ్యారెంటీ కాదు. పర్యావరణాన్ని ఫలితాలుగా మార్చడం నేర్చుకోవాలి. పర్యావరణాన్ని మనం సద్వినియోగం చేసుకోలేకపోవడానికి కారణం ఏమిటి? కార్మికులు కష్టపడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. సమయానికి వ్యూహరచన చేయాలి. బూత్ స్థాయిలో సంస్థను బలోపేతం చేయాలి. ఓటరు జాబితా తయారు చేయడం నుంచి ఓట్ల లెక్కింపు వరకు అప్రమత్తంగా ఉండాలి.కుల గణన అనేది నేడు ముఖ్యమైన అంశం అని ఖర్గే అన్నారు. ఆరు నెలల క్రితమే లోక్‌సభలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)కి అనుకూలంగా ఫలితాలు రావడంతో, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ పండితులకు అంతుబట్టని విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఎన్ని అంకగణితాలు ఉన్నా ఫలితాలను సమర్థించలేవు. కాలం మారిందని, ఎన్నికల్లో పోరాడే పద్ధతులు కూడా మారాయని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. పార్టీ తన ప్రత్యర్థుల కంటే మైక్రో కమ్యూనికేషన్ వ్యూహాన్ని మెరుగ్గా మార్చుకోవాలి. దుష్ప్రచారం , తప్పుడు సమాచారంతో పోరాడటానికి మార్గాలను కూడా కనుగొనాలి. గత ఫలితాల నుంచి పాఠాలు తీసుకుంటూ ముందుకు సాగాలి. లోటుపాట్లను తొలగించాలి. ఆత్మవిశ్వాసంతో కఠిన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ

**ఏడు నెలలుగా ఆగిన పెన్షన్ ను తిరిగి పునరుద్ధరణ...**



**/నవంబర్ 30(జనం రిపోర్టర్):** నార్పల , బొందలవాడ గ్రామానికి చెందిన కడపల పెద్దన్న మతిస్థిమితం లేక 7 నెలల క్రితం గ్రామం విడిచి ఎవరికి తెలియకుండా ఒక అనాధాశ్రమంలోకి చేరాడు. ఎక్కడున్నాడో అని గ్రామ ఉప సర్పంచ్ తెలుసుకొని గ్రామానికి తీసుకువచ్చి రద్దయిన పెన్షన్ ని తిరిగి పునరుద్ధరించేటట్లు ప్రయత్నం చేసి తిరిగి పునరుద్ధరించారు. జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులు తో మాట్లాడి పెన్షన్ పునరుద్ధరింప చేశాడు. తెలుగుదేశం ప్రభుత్వంలో రద్దయిన పెన్షన్ ను ఆరు నెలల తర్వాత పెన్షన్ ను పునరుద్ధరించి అందజేశారు. ఈ సందర్భంగా రద్దయిన పెన్షన్ ని పునరుద్ధరించి పెన్షన్ ని అందజేయడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, వీఆర్వో దాదా పీర్, వెల్ఫేర్ సెక్రటరీ శంషాద్ బేగం, వార్డు నెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# నాఖిల్ డ్యాక్ మెంట్ తయారు చేసిన జగ్గురాం నాయక్ ఫ్యామిలీ పై చర్య తీసుకోండి.. డా జాడి రామరాజు నేత



**/నవంబర్ 30(జనం రిపోర్టర్):** ఏటూరునాగారం గ్రామ పంచాయతీ పరిధిలో ఆకులవారి ఘనపురం పరిధిలో రెడ్డి లక్ష్మయ్య భూమి సర్వే నెంబర్ 247/7 గల భూమికి నాఖిల్ డ్యాక్ మెంట్ తయారు చేసిన దారంసొత్ జగ్గురాం నాయక్ రఘురామ్ నాయక్ అనసూర్య పైన న్యాయ విచారణ చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకొని పట్టాదార్లకు న్యాయం చెయ్యాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత పంచాయతీ కార్యదర్శి నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిదంగా డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ దండలతో ఫేక్ డ్యాక్ మెంట్లు తయారు చేసి ప్రభుత్వ అధికార్ల అండ దండలతో ఆదివాసీ దళిత బహుజనమైనార్టీ వర్గాల భూములు సేంట్ భూమి ఆక్రమించిన ఊరుకునే ప్రసక్తే లేదాని అన్నారు అదేవిదంగా రాజకీయ నాయకులు అధికారులు అవినీతి అక్రమాదార్లకు భూకబ్జాదారులకు మద్దతుగా ఉంటే నిరుపేదలైన ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ నిరుపేదలైన ప్రజలకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది అని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల అంటే ప్రజల సమస్య లపైన పోరాటం చేసి సమస్య పరిస్కారం చేసే వారే నాయకులు కానీ ప్రజలనుపిడించుకునేనాయకులు కాదని అన్నారు అదేవిదంగా రాజకీయ నాయకులు మారకుంటే ప్రజలు తీరుగాపడితే తట్టుకునే అవకాశం ఉండదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# విద్యాసంస్థల బంధు విజయవంతం




అమరచింత వనపర్తి నవంబర్ 30 జనం రిపోర్టర్: రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా అమరచింత,ఆత్మకూరు మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాల లను బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించి. నాణ్యమైన భోజనం అందించాలని.ఫుడ్ పాయిజన్ ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని.రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలని.అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు... ఇప్పటి కి 960 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కి గురైన్నారు కనుక ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన ఫుడ్ సప్లయ్ చేయాలని లేని పక్షంలో సెక్రటరీయేట్ ముట్టడించడా కైనా వెనుకాడబొమని ఈ సందర్భంగా హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు మహేష్, శివ, శంకర్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల ఉద్యమ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**/నవంబర్ 30(జనం రిపోర్టర్):** అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం 2.వ జాతీయ మహాసభలో డిసెంబర్ 5 6 7 తేదీల్లో జరుగుతాయని వనపర్తి జిల్లా కార్యదర్శి రవీందర్ తెలిపారు. కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న . అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరిచేరడం లేదు సమ న్యాయ కల్పనలో మన ప్రభుత్వాల కృషి లోపం కనిపిస్తుంది భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కువగా గ్రామీణ వ్యవసాయ కూలీల పని చేసే దళితులపైనే ఆధారపడి ఉంటుంది ఏటా 30 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో దళితులు. వ్యవసాయ కూలీలు రైతులతో పాటుగా ప్రధాన స్తంభాలు. దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం. విద్య వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం దేశ సంపదలో దళితుల వాట కోసం సమర శంఖారావం పూరించడానికి 2025 జనవరి 5, 6 ,7న 2.వ జాతీయ మహాసభలో నిర్ణయిస్తుంది. కరపత్రం రిలీజ్ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మసప్ప జిల్లా నాయకులు శ్యాంసుందర్ భాస్కర్ రాజేష్ రంచేంద్రి వినోద్ సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి , ఆకస్మిక, తనిఖీ



నార్పల **/నవంబర్ 30(జనం రిపోర్టర్):** , శాఖ గ్రంథాలయంను ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి %ా%.రమ, ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా గ్రంథాలయం నకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించడమైనది. రికార్డులను పరిశీలించి, అనంతరం గ్రంథాలయ సెస్ బకాయిలు వసూలు చేయుటకు కృషి చేయాలనీ అదేశించడమైనది .పాఠకులకు కాంపిటిటివ్ పుస్తకాలు అందుబాటులో ఉన్నవి కావున విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగులు వీటిని వినియోగించుకోవాలని తెలియచేయడమైనది కె. జీవన, రికార్డ్ అసిస్టెంట్, శాఖా గ్రంథాలయము, నార్పల

## గత ప్రభుత్వం పై సాకులు చెబుతూ

# విద్యుత్ ఛార్జీలను పెంచడం అమానుషం



రేపల్లె నవంబర్ 30 జనం రిపోర్టర్: ప్రజలుపై విద్యుత్ డిస్కలా సర్దుబాటుపేరుతో పెంచినా విద్యుత్ బారాలని రద్దుచేయాలిని సిపిఎం నిరసన.. బస్టాండ్ సెంటర్లో విద్యుత్ భారాలు సర్కులర్ దగ్ధం..నిరసన తెలిపిన అనంతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి కూటమి ప్రభుత్వం మీద ప్రజలకు ఆశలు ఉన్నప్పటికీ గతప్రభుత్వం మీద సాకు చెపుతు ట్రూ అప్ చార్జీలు పేరుతో గత నెలలో 7000కోట్ల పైన బారం వేస్తున్నట్లు ప్రకటించారు,ఇప్పుడు డిస్కంలా ప్రతిపాదన పేరుతో విద్యుత్ చార్జీలు విద్యుత్ నియంత్రణ మండలి బోర్డు ఎటువంటి బహిరంగ ప్రజాభిప్రాయ లేకుండా 9వేల కోట్ల రూపాయలు వచ్చే డిసెంబర్ దగ్గర నుండి 2026 నవంబర్ వరకు యూనిట్ కి 92పైసలు చొప్పున,ప్రజల దగ్గర నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతించటం అంటే సిగ్గుచెట్టు విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్తు బారాలను వెనకి తీసుకోవాలని అన్నారు.ఇప్పటికే సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలు,నిరుద్యోగులు,చేతి వృత్తిదారులకు అమలు చేస్తానన్న హామీలు అమలు చేయకుండా,మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు రోజువారి పెరుగుతుండతో ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు బారం తగ్గించకపోతే ఆంధ్రరాష్ట్రంలో చారిత్రాతకమైన మరో విద్యుత్ పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.ఆశీర్వాదం,కే.రమేష్,జె.ధర్మరాజు ఆగస్టిన్ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం తెలుగు పుస్తకాన్ని

# ఆవిష్కరించిన మంచిర్యాల ఏసిపి ప్రకాష్....





రామగుండం **/నవంబర్ 30(జనం రిపోర్టర్):** మంచిర్యాల జిల్లా ఎసిపి ప్రకాష్ ని, శనివారం మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, భారత రాజ్యాంగం తెలుగు పుస్తకాన్ని ఏసిపి ప్రకాష్ ఆవిష్కరించడం జరిగింది.గోదావరిఖనిలో డిసెంబర్ ఒకటో తేదీన జరిగే మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ జ్ఞానమాల ప్రారంభ కార్యక్రమానికి అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దపల్లి, (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, ఏఐ,ఏవైఎస్ జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ , సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్ఆర్పి 3 అసిస్టెంట్ సెక్రటరీ నెరువట్ల,తిరుపతి పాల్గొన్నారు.

# దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుష లోయ్



రేపల్లె నవంబర్ 30 జనం రిపోర్టర్ : సామాన్యులకు అర్థమయ్యేదే సరైన భాష అంటారు గురజాడ. ‘నాది ప్రజల ఉద్యమం. ఎవరిని సంతోష పెట్టడానికైనా దానిని వదులుకోలేను.’అని స్పష్టంగా ప్రకటించిన మహాకవి గురజాడ అప్పారావు. దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా వొట్టి మాటలు కట్టిపెట్టవోయ్ గట్టిమేల్ తలపెట్టవోయ్. అని చాటి చెబుతూ గురజాడ రచించిన దేశభక్తి గీతాన్ని ఇప్పటికీ తెలుగువారి గళం గానం చేస్తూనే ఉంది.ఆయన రాసిన కన్యాశుల్కం నాటకంలోని పాత్రల మాటలు తెలుగువారి నోట పలుకుబడులై నిలిచే ఉన్నాయి. మన వాళ్ళు ఉట్టి వెధవాయిలు... నాతో మాట్లాడటమే ఒక ఎడ్యుకేషన” అంటూ కన్యాశుల్కం నాటకంలో గిరిశం పాత్ర ద్వారా గురజాడ పలికించిన మాటలు, ఎవరు మరచిపోతారు గురజాడ రచనల్లో కన్యాశుల్కం (నాటకం) అగ్రగణ్యమైనది. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ గురజాడ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్తమోత్తమమైన రచనలలో ఒకటి. వాడుక భాషలో, విజయనగర ప్రాంత యాసలో రాసిన ఈ నాటకం ఈనాటికీ పాఠకులను అలరిస్తూ ఉంది. నవయుగ కవితావైతాళికుడు గిడుగు రామ్మూర్తి పంతులుకు మెట్రిక్యులేషనలో క్లాస్‌మేట్ అయిన గురజాడ అప్పారావు కందుకూరి వీరేశలింగం పంతులు లోని సంఘ సంస్కరణ, గిడుగులోని భాషా సంస్కరణలు తీసుకుని రెండింటినీ మేళవించి ఒక సాంఘిక విప్లవం తీసుకువచ్చారు.మనలోని ఆంగ్లభాషా వ్యామోహాన్ని ఎత్తి చూపుతూ, మాతృభాషలో విద్యా బోధన సాగాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతారు గురజాడ. గురజాడ విద్యార్థి దశలోనే తెలుగు, ఆంగ్లంలో కవితలు రాశారు. ఆంగ్లేయుల వలె తాను కంటికి కనిపించినదే నమ్ముతానని,ఊహాజనితాలకు తావివ్వనని ప్రకటించారు. పద్య సాహిత్యం ప్రజల వద్దకు చేరదని ‘ముత్యాల సరాలు’ ద్వారా ఒక కొత్త చందస్సు సృష్టించారు. తేలిక పదాలతో చెప్పదలచు కున్నది ప్రజలకు అర్థమయ్యేలా రాశారు.సాహిత్యానికి ఒక కొత్త ఒరవడి సృష్టిస్తూ ‘దేశమంటే మట్టి కాదోయ్, దేశ మంటే మనుషులోయ్’ అని తన దేశభక్తి గీతంలో సమాజానికి ప్రబోధించారు.’పుత్తడి బొమ్మ పూర్ణమ్మ,దిద్దుబాటు వంటి రచనలు ఆయన చేసారు.స్త్రీ విద్య ఆవశ్యకతను ఏనాడో చాటి చెప్పిన గురజాడ స్త్రీలు విద్యావంతులు కావాలని, వంట గదిని దాటి బయటకు రావాలని, ఉత్పత్తిలో వారు కూడా భాగస్వాములైన నాడే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని చాటి చెప్పారు గురజాడ. స్త్రీలు ఆత్మరక్షణ కోసం యుద్ధ విద్యలు నేర్చుకోవాలని ఆనాడే చెప్పారు.వాడుక భాష ప్రచారం చేసేందుకు సాహిత్యాన్ని ఒక సాధనంగా వాడుకున్నారు. ప్రజల భాషకు పట్టం కట్టిన ప్రజాకవి గురజాడ. 1862 సెప్టెంబర్ 21న జన్మించిన గురజాడ 1915 నవంబర్ 30న తుదిశ్వాస విడిచారు.ప్రజలు గురజాడను ఆదర్శంగా తీసుకోవాలి వారి అచ్చారణలు పాటించాలని ప్రతివక్కరు కోరుకుందాం

# ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎయిడ్స్ వ్యాధి అంటుకునేది కాదు అంటించుకునే వ్యాధి**



రేపల్లె నవంబర్ 30 జనం రిపోర్టర్: స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ ఎస్ ఎస్ - ఎన్ సీ సీ సంయుక్త ఆధ్వర్యంలో కమిషనరేట్ అఫ్ కాలేజీయేట్ వారి ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాలలోభాగంగా శనివారం రేపల్లె పట్టణంలో ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీసీ రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని కళాశాల ప్రాంగనం నుంచి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పరిసరప్రాంత ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధికి మందులేదు- నివారణ ఒక్కటే మార్గమని స్లోగన్స్ చెప్పి అవగాహన కల్గించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి కోటేశ్వరరావు, డాక్టర్ ఎం దాసు , కె బాల గురవయ్య, ఎన్ సీ సీ క్యాడట్లు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

# ముందు రోజే పించన్ల పండుగ



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **/నవంబర్ 30(జనం రిపోర్టర్):** కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడంలో ముందడుగు వేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛను అందిస్తారు. అయితే డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని ఈ నెల 30న పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని స్పష్టం చేశారు. ఈ మేరకు నందిగామ మున్సిపాలిటీలో తంగిరాల సౌమ్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా చిన్నచిన్న సమస్యలుంటే వెంటనే సరిదిద్ది పెన్షన్ల పంపిణీని కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2,31,127 పెన్షన్లకు రూ. 97.93 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సామాజిక భద్రతను పెంచే ఉద్దేశంతో పెన్షన్ల పంపిణీని మరింత సరళీకృతం చేసిందన్నారు. వివిధ కారణాల వల్ల రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే అతని భార్య మరుసటి నెల నుంచే స్పౌజ్ పెన్షన్ (వితంతు పెన్షన్) పొందేలా వీలుకల్పించినట్లు వివరించారు.

# పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

**ఎన్టీఆర్ భరోసా ద్వారా అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పెన్షన్ల పంపిణీ.**

**పెన్షనర్ కళ్ళల్లో ఆనంద క్షణాలను మరువలేం.**

**జిల్లాలో 2,31,127 మందికి రూ. 97.93 కోట్లు పెన్షన్ల పంపిణీ.**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ **/నవంబర్ 30(జనం రిపోర్టర్):** పేదలకు సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూతను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని 1వ తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు నేరుగా ఇంటివద్దనే పెన్షన్లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో వేకువజామునే వృద్ధాప్య పెన్షన్ దారుడు దొప్పలపూడి సాంబశివరావు, విభిన్నప్రతిభావంతుల పెన్షన్ దారులు గౌరినేని శ్రీలేఖ, మొక్కపాటి సత్యశ్రీ ల ఇంటి తలుపు తట్టి పెన్షన్ సొమ్మును అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు చెందిన వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,31,127 మంది లబ్ధిదారులకు రూ.97.93 కోట్లు పెన్షన్లను ఒకరోజు ముందుగానే అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ భద్రత పెన్షన్ల కార్యక్రమాన్ని పండుగ వాతావరంలో నిర్వహిస్తున్నామన్నారు. వేకువజామునే లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పింఛన్లను నగదు రూపంలో వారికి అందజేస్తున్నప్పుడు లబ్ధిదారుని కళ్ళలో చూసిన ఆనందక్షణాలను ఎప్పటికి మరువలేనన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమకు మ్యాప్ చేసిన లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ మొత్తం అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారిపై నిజమైన ప్రేమ, చిత్తశుద్ధితో ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసాను అందిస్తుందన్నారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరుచేస్తామని అదే విధంగా గతంలో వివిధ కారణాల వల్ల పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను పునఃపరిశీలించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కాకి దేవమాత, ఎంపీడీఓ సునీతశర్మ, తహశీల్ధార్ వై.వెంకటేశ్వరావు, మండల విస్తరణ అధికారి వి. మనోజ్, పంచాయితీ కార్యదర్శి వైఎస్ భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలి

**ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, నవంబర్ 30: గతంలో సంభవించిన అధిక వర్షాలు వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో అన్నదాతలు పూర్తిగా నష్టపోయారని, వారిని తక్షణమే ఆదుకోవాలని ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం నాడు విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయం రైతు శిక్షణ కేంద్రం భవనంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశం (డీఆర్సీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో సంభవించిన విపత్తుతో మునేరు వరదతో నందిగామ నియోజకవర్గంలో పంటపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతంగం తీవ్ర నష్టాల పాలయ్యారని తెలిపారు. కొందరికి ఇళ్లు దెబ్బతిన నష్టపరిహారం అందాల్సిన వారికి పరిహారం అందజేయాలని కోరారు. ప్రత్యేకించి దెబ్బతిన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేసి రైతులకు వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కలెక్టర్ లక్ష్మీషా మరియు ఎన్టీఆర్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నేడు పూలే అంబేడ్కర్ జ్ఞానమాల ప్రారంభం...

**ప్రారంభకులు, పరికిపండ్ల నరహరి,**

**మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ....**



బాబాసాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన,భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగ, గోదావరిఖని పట్టణంలో ఆదివారం ఉదయం పదిగంటలకు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము,ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, సింగరేణి ఆర్ జి వన్ ఏరియా హాస్పిటల్ అడిషనల్ చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ కుమార్, మంచిర్యాల ఏసిపి ఆర్, ప్రకాష్, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఏ ఇంద్రసేనారెడ్డి, తోపాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు,వివిధ రాజకీయ నాయకులు, కార్పొరేటర్లు, పాల్గొంటున్నట్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి, సతీష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద, మహేందర్,తెలిపారు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూలే,అంబేద్కర్, జ్ఞానమాల కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 01 - డిసెంబర్ - 2024

## అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు
## నిజామాబాద్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు, సీజ్‌లు..

**జనం రిపోర్టర్ ప్రత్యేక కథనానికి స్పందించిన మైన్స్ అధికారులు..**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్ నవంబర్ 30: అక్రమ మైనింగ్, ఖనిజ రవాణాను అరికట్టేందుకు గనుల శాఖ అధికారులు గత మూడు రోజులుగా




నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. సంబంధాలు. నవంబర్ 27, 2024న ఆర్మూర్, మక్లూర్, ముగ్పాల్ మండలాల్లోని పలు రాతి మెటల్ క్వారీలను సాంకేతిక సిబ్బంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మక్లూర్ మండలంలో యంత్రాలను, ముగ్‌పాల్ మండలంలో కంకర టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లకు అప్పగించారు. నవంబర్ 28, 2024న బోధన్, పోతన్ గల్, సాలూర మండలాల్లో ఇలాంటి తనిఖీలు జరిగాయి. మైనింగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు రెండు ఇసుక రవాణా వాహనాలు, ఒక ఇటుక రవాణా వాహనం, ఒక రోడ్డు మెటల్ రవాణా భద్రపరిచే వాహనాన్ని






అధికారులు సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం ఈ వాహనాలను కూడా పోలీసులకు అప్పగించారు. క్వారీ లీజుల వద్ద రెగ్యుటార్ తనిఖీలు నిర్వహించడం మరియు ఖనిజ రవాణా వాహనాలపై రూట్ తనిఖీలను అమలు చేయడం ద్వారా మైనింగ్ డిపార్ట్‌మెంట్ తన నిఘాను ముమ్మరం చేస్తోంది. చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, నిబంధనల ప్రకారం అనధికార క్వారీలు లేదా ఖనిజ రవాణాలో నిమగ్నమై ఉన్న వ్యక్తులు లేదా సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ ప్రయత్నాలు జిల్లాలో స్థిరమైన మైనింగ్ పద్ధతులను నిర్ధారించడం మరియు సహజ వనరుల దోపిడీని నిరోధించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## మిస్సయిన బాలుని తల్లిదండ్రులుగా అప్పగించిన పోలీసులు



రేపల్లె నవంబర్ 30 జనం రిపోర్టర్ : బాయ్ మిస్సింగ్ కేసు నమోదు అయిన 16 గంటలలో నే బాలుడిని గుర్తించి తల్లి దండ్రులకు అప్పగించడంతో పలువురు హర్షం వ్యక్త చేస్తున్నారు శనివారం తప్పి పోయిన గంటా కార్తీక్ 5 సంవత్సరములు, బాలుడను వెతికి పట్టుకొని ఫిర్యాది అయిన గంటా రాజ కుమారి తండ్రి పోతురాజు కు (బాలుడు మేనత్త) అప్పగించిన రేపల్లె పోలీసులు. తమ పిల్ల వాడిని అతి కొద్ది సమయం లోనే తమకు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పిల్లవాడి బందువులు మరియు స్థానికులు

## ఫూడ్ పాయిజన్ ఘటనల పై
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదు

**నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం- ఎస్ ఎఫ్ ఐ - ఏఐఎస్ఎఫ్ - పిడిఎస్ యు- ఏ ఐ పి ఎస్ యు,**

**బందు సందర్భంగా అరెస్టులను ఖండించండి**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ )నవంబర్ 30/: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా ఫుడ్ పాయిజన్ ఘటనల పై ప్రభుత్వ పాఠశాలనూ బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ, పిడిఎస్ యు,జిల్లా ప్రధాన కార్యదర్శులు రాచకొండ విగ్నేష్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలో కల్తీ ఆహారంతో, ఫుడ్ పాయిజన్ల సంఘటనలు, పాము కాటుతో, విద్యార్థుల మరణం, మధ్యాహ్న భోజనం పథకంలో కారం మెతుకులతో, చాలీచాలని భోజనాలతో ప్రభుత్వం విద్యా రంగన్ని నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తూతూ మంత్రంగా పర్యవేక్షణలు చేయడం, విద్య శాఖకు మంత్రి లేకపోవడం, సిగ్గుచేటన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి ఫుడ్ పాయిజన్ల ఘటనపైన సమీక్ష నిర్వహించి దీర్ఘకాలిక కమిటీ వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడలన్నారు. మధ్యాహ్న భోజనం సంబంధించిన నిధులను పెంచి, నాణ్యత కలిగిన భోజనాలను అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు గురుకుల కేజీబీవీలలో సంక్షేమ హాస్టల్స్ ల లో అనేక ఘటనలు జరుగుతున్న చోద్యం చూస్తున్నారన్నారు. వెంటనే విద్య రంగ సమస్యలు పట్టించుకోకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం జరుగుతుందని హెచ్చరించారు. నిజామబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బందు విజయవంతం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్,ల్లా కార్యదర్శి రఘురామ్, పి డి ఎస్ యు, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏ ఐ పి ఎస్ యు, జిల్లా కార్యదర్శి బోడ అనిల్, ఎస్ఎఫ్ఐ, జిల్లా అధ్యక్షురాలు దీపిక, నవీన్, కుశాల్, సాయి సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి ఇంట్లో భగవద్గీత తప్పనిసరిగా ఉండాలి

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (జనం రిపోర్టర్): స్వయంగా భగవంతుడు అయినటువంటి శ్రీకృష్ణుడు అందించిన అద్భుతమైన మార్గదర్శనియ గ్రంథం భగవద్గీత.. అలాంటి భగవద్గీత ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాలని.. ప్రతిరోజు భగవద్గీత పారాయణం చేస్తే మనిషి సన్మార్గంలో వెళ్లడానికి దోహదపడుతుందని లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఇస్కాన్ టెంపుల్ నుంచి వచ్చిన హరే రామ హరే కృష్ణ బృందం గత రెండు మూడు రోజులుగా వికారాబాద్ పట్టణంలో పర్యటిస్తున్నది. ఇందులో భాగంగా భగవద్గీత ప్రాముఖ్యతను తెలుపుతూ భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేస్తుంది. ఇది తెలుసుకున్న చైర్ పర్సన్ దంపతులు ఈరోజు ఉదయం హరే రామ హరే కృష్ణ బృందం దగ్గరికి వెళ్లి తమవంతుగా డొనేషన్ అందించారు. దాంతో వారు చైర్ పర్సన్ దంపతులకు భగవద్గీత పుస్తకాలు అందించారు. ఈ పుస్తకాలను వికారాబాద్ పట్టణ ప్రజలకు పంచుతామని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతిరోజు భగవద్గీత పఠనం ద్వారా ఉత్తమ మానవీయ విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి దోహదపడే మనుషులు తయారు అవుతారు. నేటి ఆధునిక యుగంలో భగవద్గీత అత్యుత్తమమైన వ్యక్తిత్వ వికాసానికి ఉపయుక్తమైన గ్రంథం. కాబట్టి ప్రతి ఒక్కరు భగవద్గీత పఠనం చేయాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సత్కరించిన
## భీమారం కబడ్డి క్రీడాకారుల బృందం



హసన్ పర్తి మండలం నవంబర్ 30 జనం రిపోర్టర్: హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మొహమ్మద్ అజీజ్ ఖాన్ రెండవ సారి ఎన్నికైన సందర్భంగా శనివారం 55వ డివిజన్ భీమారంలో నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సరిపడా పుస్తకాలు అందిస్తూ వారికి తోడ్పడాలని తెలిపారు మరియు కబడ్డి అసోసియేషన్ బాధ్యులుగా కబడ్డి క్రీడాకారులకు తోడ్పాటునందించి, భవిష్యత్తులో మరింత మందిని క్రీడాకారులను తయారు చేస్తూ.క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కబడ్డి అసోసియేషన్ హన్మకొండ జిల్లా సెక్రటరీ ఆకుల సారంగపాణి, అడ్వైజర్ బిన్నీ లక్ష్మణ్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కుమార్, జాతీయ స్థాయి కబడ్డి క్రీడాకారులు చెట్లపెల్లి లింగమూర్తి,సంగాల విక్టరీ బాబు, ఆకుల కుమార్, పల్లపు కిషన్,సంగాల రాజు, జక్కుల రాజు, అటికం శ్రావణ్, పల్లపు రవికుమార్, చింతల నరేష్, బర్ల రేవంత్ మరియు కబడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ లో జరిగే
## రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (జనం రిపోర్టర్): భారతదేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా అత్యధిక మొత్తంలో రైతు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతు ప్రభుత్వంగా విశేష ఆదరణ పొందుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్న తరుణంలో... వికారాబాద్ మున్సిపాలిటీ నుంచి మహిళ రైతులతో తరలి వెళ తున్న బస్సును చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ముగిసిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్.



పొన్నూరు నవంబర్ 30. జనం రిపోర్టర్: అప్‌సైక్లింగ్ సహాయంతో ప్లాస్టిక్‌ను క్రియేటివ్‌గా మార్చి అధిక విలువ కలిగిన వస్తువులుగా తయారు చేయడం వలన పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదం చేస్తుందని ఐఐఎస్‌సీ బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ సూర్యసారథి బోస్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సెర్బ్ ఇండియా ఏఎన్‌ఆర్‌ఎఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " ఫ్రాంటియర్స్ ఇన్ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్‌సీఎఫ్‌పీఎస్‌టీ%-%2024)" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐఎస్‌సీ బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ సూర్యసారథి బోస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రీసైక్లింగ్ మరియు అప్‌సైక్లింగ్ వలన ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించి సమీప ప్రదేశాలను శుభ్రంగా ఉంచే అవకాశం ఉందన్నారు. కొత్త ప్లాస్టిక్ ఉత్పత్తి కోసం అవసరమయ్యే ముడి సరుకు అవసరం కూడా తగ్గుతుందన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రక్రియ వలన గాలి కాలుష్యం కూడా తగ్గుతుందన్నారు. విట్రిమర్ల సహాయంతో సముద్ర జలాన్ని త్రాగునీటిగా మార్చవచ్చునన్నారు. విషపూరిత లోహాలను నీటిలో నుంచి ఫిల్టర్ చేయడం, తక్కువ ఖర్చుతో ఎక్కువ నీటిని శుభ్రపరిచే సాంకేతికతని తెలియజేసారు. ఈ మెటీరియల్స్ భవిష్యత్తులో పర్యావరణ హితంగా ఉండటంతో పాటు కాలుష్య నివారణలో కీలకం కానున్నాయని వెల్లడించారు. ఈ పదార్థాలు వాహనాలు, ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాల్లో ఉపయోగపడతాయని తెలియజేసారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన



పూణెలోని హెచ్‌ఈఎంఆర్‌ఎల్ డీఆర్‌డీవో సైంటిస్ట్%-%ఎఫ్ డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణణ్ మాట్లాడుతూ హై ఎనర్జీ మెటీరియల్స్‌లో రసాయన సంక్లిష్టతలు గుణాత్మకంగా డిజైన్ చేయడం ద్వారా తక్కువ పరిమాణంలో ఎక్కువ శక్తిని విడుదల చేయగల సామర్థ్యం ఉంటుందని తెలియజేసారు. కంప్యూటర్ మోడలింగ్ మరియు సిమ్యులేషన్స్ ద్వారా మెటీరియల్స్ యొక్క స్వభావాన్ని అర్థం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో భాగంగా నిర్వహించిన పలు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వేలూరులోని తిరువల్లువర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ డైరక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్, హెడ్ కే.దినకరన్, హైదరాబాద్‌లోని ఐఐసీటీ సైంటిస్ట్ డాక్టర్ కేఎస్‌ఎన్.రాజు, విశాఖపట్నంలోని ఐఐపీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ గుప్త చందలూరి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## చేతన హత్యకు గురైన మృతి చెందడంతో పట్ల
## సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు




మడకశిర నవంబర్ 30 జనంరిపోర్టర్: సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్.జి.పవిత్ర ఆధ్వర్యంలో చేతన హత్యను ఖండిస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని.కొవ్వొత్తులతో విద్యార్థులు ర్యాలీ చేపట్టి వైయస్సార్ సర్కిల్ వద్ద మానవహారంగా కొవ్వొత్తులతో నిరసన తెలిపి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.పెద్ద ఎత్తున విద్యార్థి చైతన్ ను హత్య చేసిన హంతకున్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్ .జి.పవిత్ర మాట్లాడుతూ ఆమిదాలగొంది గ్రామంలోని హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న చేతన్ ను పాఠశాల నుండి మేనమామ కిడ్నాప్ చేసి మడకశిర పావగడ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో బాలుడుని హతమార్చడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటివి పునరావ్రతం కాకుండా గట్టి చర్యలు ప్రభుత్వం పోలీస్ అధికార యంత్రాంగం చేపట్టాలన్నారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులపై శ్రద్ధ వహించాలన్నారు.ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. చైతన్ హత్యా కేసును కొన్ని గంటలకే ఛేదించి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసిన పోలీస్ ఉన్నత అధికారి ఎస్.పి. డి.ఎస్పి. సి ఐ లను మరియు పోలీస్ సిబ్బందిను అభినందించారు.నిందితుడుకి సహకరించిన వాళ్లు ఎంత మంది ఉన్న వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్ర్యమంలో బాలికల హాస్టల్ వార్డెన సునిత సిపిఐ,నాయకులు,కన్యాకుమారి,అంజలీదేవి,నవీన్, లావణ్య, అంజలిపాల్గొన్నారు.

## జూలపల్లి మండల కేంద్రంలో
## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**-వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పాటకుల మహేష్**



జూలపల్లి, నవంబర్ 30, జనం, రిపోర్టర్: పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండల కేంద్రంలో వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పాటకుల మహేష్ ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్ లు, పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అరుణ, చింతమల నాగరాజు,పాటకుల ప్రణయ్, సమీర్, పాటకుల భూమేష్, చిదూరు అజేయ్, పాటకులు నిచ్చల్, లక్ష్మి , సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా స్వామివారి కి ప్రత్యేక పూజలు



పొన్నూరు నవంబర్ 30. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత సుందర మల్లికార్జున స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి కన్నుల పండుగగా ప్రత్యేక పూజలు జరిగాయి. మల్లికార్జున స్వామి ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారికి అభిషేకాలు, హొమాలు, అర్చనలు గావించారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఆర్ డి ఓ మధుసూదన రావు దంపతులు పాల్గొని స్వామివారికి తలంబ్రాలు సారే సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను వడాల శెట్టి వెంకటేశ్వరరావు కుమారుడు వెంకటశివరావు (ఆటో శివ) పర్యవేక్షించారు. కార్తీక మాసం చివరి రోజు కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్వామివారికి కర్పూర హారతి చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సహకారంతో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల
## సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



**పొదిలి /నవంబర్ 30(జనం రిపోర్టర్):** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ కలెక్షన్ మొదలుపెట్టిన విషయం అందరికీ తెలిసిందే ఈ కలెక్షన్ లో భాగంగా ఈరోజు పొదిలికి చెందిన శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రతి శనివారం నిరుపేదలకు భోజనం పంపిణీ స్వయంగా వండి వస్తున్నారు. ఈరోజు శనివారం ప్రతి శనివారం లాగానే ఈరోజు కూడా నిరుపేదలకు భోజనం అందివ్వడం జరిగింది ఫౌండేషన్ వారు ఈ భోజనాన్ని భద్రపరిచి పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో వందమంది నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ మాట్లాడుతూ మీరు జరుపుకునే పుట్టినరోజు, పెళ్లి శుభకార్యాలయాలలో మిగిలిన భోజనాన్ని వృధాగా పడవేయకుండా పొదిలి పరిసర ప్రాంతాలలో ఉన్నవాళ్లు 8500009928 ఈ నెంబర్కు సంప్రదించి అందించగలరని మీ భోజనాన్ని మీ పేరు మీద మరో నలుగురికి అందజేస్తామని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పేదలకు దుప్పట్లు పంపిణీ



పొన్నూరు నవంబర్ 30. జనం రిపోర్టర్: దాతల ఆశయం మేరకు ప్రతి ఏటా నవంబర్ లేదా డిసెంబర్ లో ఒక శనివారం సాధువులు, బీదవారు,వికలాంగులు మొదలగు వారికి దుప్పట్లు పంపిణీ మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమము చేసే విధంగా దాత కొమ్మూరి రత్తయ్య సదావర్తి ఆదర్శం మేరకు శనివారం 150 మంది సాధువులు, బీదలు,వికలాంగులు మొదలగువారికి దుప్పట్లు పంపిణీ, అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో కొమ్మూరి రత్తయ్య సదావర్తి ఫౌండర్ ఫ్యామిలీ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొమ్మూరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈవో కొణతం భవానీ ప్రసాదరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో కొమ్మూరి రత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల సాధువుల ఆకలి తీర్చేందుకు కొమ్మూరి రత్తయ్య వంటి వారు ఈ విధంగా సదావర్తి ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. దీన్ని ఆదర్శంగా తీసుకొని మరింతమంది పేదల ఆకలి తీర్చేందుకు ముందుకు రావాలని కోరారు .రత్తయ్య మెంబర్ కొమ్మూరి సుబ్బారావు అవ్వారు ఆదెమ్మ ధర్మ సత్రం ఫౌండర్ ట్రస్టీ అవ్వారువెంకటేశ్వరరావు,ఇంటర్నేష నల్ ఆర్య వైశ్య సంఘ కార్యదర్శి బాపనపల్లి ప్రభాకర లక్ష్మి ప్రసాదరావు దేవస్థానం సిబ్బంది,పురప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహావీర్ వైద్య కళాశాల వైద్య బృందంచే వికారాబాద్
## క్లబ్ లో ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించిన
## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (జనం రిపోర్టర్): వికారాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహావీర్ వైద్యకళాశాల బృందం చె శనివారం వికారాబాద్ క్లబ్లో ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఆయనం మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, డీ ఎం హెచ్ ఓ వెంకట రమణ, వికారాబాద్ క్లబ్ అధ్యక్షులు లవకుమార్, లయన్స్ క్లబ్ మెంబర్లు, మహావీర్ వైద్యశాల వైద్యులు, ప్రజాప్రతినిధులు,




నాయకులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ తన సందేశంలో. మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు నా అభినందనలు. రాజకీయాల కంటే ముందు స్వంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాను. మా కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గ్యాక్ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అవసరమైన వారికి సహాయం అందిస్తున్నాను. పరిసర గ్రామాలలో హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేస్తే ట్రస్ట్ తరుపున సహాయం అందిస్తాను. వికారాబాద్ మెడికల్ కాలేజీ నిర్మాణం వేగంగా జరుగుతుంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ జరుగుతుంది. వీటితో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి.

## నిజామాబాద్ జిల్లా పాక్సో కోర్టు
## న్యాయమూర్తి, అదనపు జిల్లాజడ్జి కనకదుర్గ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ )నవంబర్ 30/: బాలలపై విస్తృత మవుతున్న అన్ని రకాల హింసలను లైగిక దాడులకు నిరోధించాల్సిన గురుతర బాధ్యత పౌర సామాజంపై ఉన్నదని నిజామాబాద్ జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి, అదనపు జిల్లాజడ్జి కనకదుర్గ తెలిపారు. శనివారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని తన చాంబర్ లో విలేఖరుల సమావేశంలో ఆమె పోక్సో చట్టం విశిష్టతను వివరించారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం-2012 ను చిన్నగా పోక్సో చట్టంగా పిలవడం జరుగుతున్న దాని తెలిపారు. పోక్సో చట్టం ప్రకారం ప్రత్యేక పోక్సో కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పద్దెనిమిది ఏళ్ల లోపు బాల, బాలికపై జరిగిన లైంగిక దాడులను విచారిస్తాయని అన్నారు. గతంలో అమ్మాయిలకు చట్టపరమైన రక్షణ తక్కువగా ఉండేదని పోక్సో చట్టం అమలుతో వారికి చట్టపరమైన రక్షణ పెరిగిందని అన్నారు.పోక్సో చట్టం ద్వారా మగ పిల్లలకే శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. అమ్మాయి అయిన కోరాదని కోరారు. ఇంటర్నెట్,అన్నారు.పోక్సో చట్టం ద్వారా మగ పిల్లలకే శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. అమ్మాయి అయిన అబ్బాయి అయిన ప్రేమ అనే ఊబిలో చిక్కుకోరాదని కోరారు. ఇంటర్నెట్, పోర్నోగ్రఫీ ప్రభావం వలన పిల్లలపై దుష్ప్రభావాలు పడుతున్నాయని అన్నారు. అక్రమ సంబంధాలు,కులాల మధ్య అంతరాల వలన పిల్లలపై ప్రభావం చూపి పోక్సో కేసులు పెరగడానికి ఒక కారణంగా ఆమె విశదీకరించారు.డ్రగ్స్ వినియోగం, సత్ప్రవర్తన లేకపోవడం,సభ్యత సంస్కారాలు లోపించడం అనే పరిస్తితులు మగ పిల్లలపై ప్రభావం చూపిస్తున్నయని జడ్జి కనకదుర్గ అన్నారు. నేరాల తీవ్రతను బట్టి పోక్సో చట్టం ప్రకారం ఇరవై ఏళ్ళ జైలుశిక్షలు,ఉరి శిక్ష కూడా విధించాడానికి చట్టం వీలు కల్పిస్తుందని తెలిపారు.



# ఇదేం బౌలింగ్?.. హార్దిక్ శైలిపై కోచ్ అసంతృప్తి!.. ఇకపై..

దాదాపు రెండు నెలల విరామం తర్వాత టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా పునరాగమనం చేయనున్నాడు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టీ20 సందర్భంగా ఈ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో భారత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పర్యవేక్షణలో యువ పేస్ దళంతో కలిసి నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

హార్దిక్ పాండ్యా శైలిపై కోచ్ అసంతృప్తి!

అయితే, హార్దిక్ పాండ్యా బౌలింగ్ శైలి పట్ల మోర్కెల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. స్టంప్స్‌నకు మరీ దగ్గరగా బంతిని విసిరే విధానాన్ని మార్చుకోవాలని హార్దిక్‌కు సూచించినట్లు తెలుస్తోంది. అదే విధంగా.. పరిగెత్తుతూ.. బాల్‌ను రిలీజ్ చేసేటపుడు కూడా ఇంకాస్త జాగ్రత్తగా వ్యవహరించాలని ఈ ఆల్‌రౌండర్‌తో మోర్కెల్ గట్టిగానే చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తన శైలికి భిన్నంగా మోర్కెల్ కాస్త స్వరం హెచ్చించి మరీ.. పాండ్యాకు పదే పదే బౌలింగ్ యాక్షన్ గురించి హితబోధ చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది. అయితే, ఇందుకు పాండ్యా కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. అనంతరం.. యువ ఫాస్ట్‌బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్‌లపై మోర్కెల్ దృష్టి సారించి.. వారి చేత ప్రాక్టీస్ చేయించినట్లు సమాచారం.

సూర్యకుమార్ యాదవ్‌కు పెద్దపీట

ఇదిలా ఉంటే.. పేస్ బ్యాటరీ స్పీడ్ గన్స్‌ను తీసుకువచ్చిందంటూ ఈ బౌలర్ల ప్రాక్టీస్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. కాగా హార్దిక్ పాండ్యా చివరగా శ్రీలంక పర్యటనలో భాగంగా టీ20 సిరీస్‌లో పాల్గొన్నాడు. అయితే, ఈ టూర్ సందర్భంగా భారత పొట్టి క్రికెట్ జట్టు కెప్టెన్‌గా హార్దిక్ పేరును ప్రకటిస్తారనుకుంటే.. బీసీసీఐ మాత్రం సూర్యకుమార్ యాదవ్‌కు పెద్దపీట వేసింది.

మూడు టీ20లు.. వేదికలు ఇవే

అరుదైన పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్‌కు గాయాల బెడద పొంచి ఉంది కాబట్టే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. ఇక తాజా సిరీస్ విషయానికొస్తే.. ఆదివారం(అక్టోబరు 6) నుంచి టీమిండియా- బంగ్లాదేశ్ మధ్య టీ20 సిరీస్ మొదలుకానుంది. ఇందులో భాగంగా జరిగే మూడు మ్యాచ్‌లకు గ్వాలియర్(అక్టోబరు 6), ఢిల్లీ(అక్టోబరు 9), హైదరాబాద్(అక్టోబరు 12) ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో మొదటి టీ20 కోసం గ్వాలియర్‌కు చేరుకున్న టీమిండియా ప్రాక్టీస్‌లో తలమునకలైంది. ఇక బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా యువ స్పీడ్ గన్ మయాంక్ యాదవ్ తొలిసారి టీమిండియా సెలక్టర్ల పిలుపు అందుకున్నాడు.

బంగ్లాతో టీ20 సిరీస్‌కు భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.




# పాక్ కెప్టెన్‌గా ఎవరూ ఊహించని ప్లేయర్?

పాకిస్తాన్ వైట్ బాల్ కెప్టెన్సీకి స్టార్ ప్లేయర్ బాబర్ ఆజం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వర్క్‌లోడ్ కారణంగా కెప్టెన్సీ నుంచి బాబర్ తప్పుకున్నాడు. ఈ క్రమంలో కొత్త కెప్టెన్‌ను వెతికే పనిలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పడింది. తమ సొంత గడ్డపై జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ముందు నూతన సారథిని ఎంపిక చేయాలని పీసీబీ భావిస్తోంది. అయితే బాబర్ వారసుడిగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ పీసీబీ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే తాజాగా పాక్ కెప్టెన్సీ ఎంపిక సంబంధించి మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అయితే పీసీబీ తమ జట్టు కెప్టెన్సీ రోల్ కోసం ముగ్గురు ఆటగాళ్లని షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అందులో మహ్మద్ రిజ్వాన్ పేరు లేదంట. జియో సూపర్ ఛానల్ రిపోర్ట్ ప్రకారం.. మొహ్సిన్ నఖ్వీ నేతృత్వంలోని పాక్ క్రికెట్ బోర్డు తమ కెప్టెన్సీ కోసం సౌద్ షకీల్, ఫఖర్ జమాన్ పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

కెప్టెన్‌గా అతడే?

కాగా ఫఖర్ పేరును పరిగణలోకి తీసకున్నప్పటకి బోర్డు పెద్దలు మాత్రం షకీల్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో పాక్ వైస్ కెప్టెన్‌గా షకీల్ బాధ్యతలు నిర్వర్తించాడు. పాక్ ఘోర పరాభావం పొందినప్పటకి షకీల్ మాత్రం తన ప్రదర్శనలతో ఆకట్టకున్నాడు. ఈ క్రమంలోనే తమ జట్టు వైట్ బాల్ కెప్టెన్సీని అప్పగించాలని పీసీబీ భావిస్తుందంట. మరోవైపు రిజ్వాన్ కెప్టెన్‌గా నియమించడాన్ని వర్క్‌లోడ్ కారణంగా ప్రధాన కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ వ్యతిరేకిస్తున్నట్లు వినికిడి. కాగా పాక్ జట్టు స్వదేశంలో ఇంగ్లండ్ టెస్టు సిరీస్ అనంతరం పరిమిత ఓవర్ల సిరీస్ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ పర్యటనకు ముందు పాక్‌కు కొత్త కెప్టెన్ వచ్చే ఛాన్స్ ఉంది.

# టీమిండియా స్పీడ్ గన్స్... ఫైరింగ్‌కు సిద్ధం!

**బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ముందు**

టీమిండియా పేస్ బౌలర్లు నెట్స్‌లో కఠోరంగా శ్రమిస్తు న్నారు. భారత స్పీడ్ గన్స్ అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, హార్దిక్ పాండ్యా పసికూన బంగ్లాదేశ్‌పై ఫైరింగ్‌కు సిద్ధమవుతున్నారు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పర్యవేక్షణలో భారత పేస్ విభాగం రాటుదేలుతుంది. టీమిండియా పేసర్లు ప్రాక్టీస్‌లో నిమగ్నమైన వీడియోను బీసీసీఐ సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియో ప్రస్తుతం వైరలవుతుంది. కాగా, బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ అక్టోబర్ 6 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌కు గ్వాలియర్‌లోని మాధవరావ్ సింధియా స్టేడియం వేదిక కానుంది. అనంతరం రెండో టీ20 అక్టోబర్ 9న న్యూఢిల్లీ వేదికగా.. మూడో టీ20 అక్టోబర్ 12న హైదరాబాద్ వేదికగా జరుగనున్నాయి.

బంగ్లాదేశ్‌తో టీ 20 సిరీస్‌కు భారత జట్టు.. అభిషేక్ శర్మ, సంజు శాం సన్, సూర్యకుమార్ యాదవ్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష దీప్ సింగ్, మ యాంక్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా







# డబుల్ సెంచరీ చేజార్చుకున్న అభిమన్యు ఈశ్వరన్





ముంబైతో జరుగుతున్న ఇరానీ కప్ 2024 మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా ఆటగాడు అభిమన్యు ఈశ్వరన్ తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈశ్వరన్ 191 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద షమ్స్ ములానీ బౌలింగ్‌లో తనుశ్ కోటియన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. నాలుగో రోజు ప్రారంభం నుంచి జాగ్రత్తగా ఆడిన ఈశ్వరన్ అనవసర స్వీప్ షాట్ ఆడి డబుల్ సెంచరీ చేసే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్నాడు. అంతకుముందే మరో ఓవర్‌నైట్ బ్యాటర్ ధృవ్ జురెల్ కూడా సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. జురెల్ 93 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద షమ్స్ ములానీ బౌలింగ్‌లో? హార్దిక్ తామోర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. మూడు పరుగుల స్వల్ప వ్యవధిలో రెస్ట్ ఆఫ్ ఇండియా రెండు కీలకమైన వికెట్లు కోల్పోవడంతో కష్టాల్లో పడింది. నాలుగో రోజు లంచ్ విరామం (104 ఓవర్ల తర్వాత) సమయానికి రెస్ట్ ఆఫ్ ఇండియా స్కోర్ 400/6గా ఉంది. సరాన్ష్ జైన్ (3), మానవ్ సుతార్ (2) క్రీజ్‌లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా ముంబై తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 137 పరుగులు వెనుకపడి ఉంది. రెస్ట్ ఆఫ్ ఇండియా ఇన్నింగ్స్‌లో రుతురాజ్ గైక్వాడ్ 9, సాయి సుదర్శన్ 32, దేవ్‌దత్ పడిక్కల్ 16, ఇషాన్ కిషన్ 38 పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్తి, షమ్స్ ములానీ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. జునెద్ ఖాన్, తనుశ్ కోటియన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ ఖాన్ అజేయ డబుల్ సెంచరీతో (222) ముంబై భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డాడు. అజింక్య రహానే (97) తృటిలో సెంచరీ మిస్ చేసుకోగా.. శ్రేయస్ అయ్యర్ (57), తనుశ్ కోటియన్ (64) అర్ధ సెంచరీలతో రాణించారు. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లలో ముకేశ్ కుమార్ ఐదు వికెట్లు పడగొట్టగా.. యశ్ దయాల్, ప్రసిద్ధ్ కృష్ణ తలో రెండు, సరాన్ష్ జైన్ ఓ వికెట్ దక్కించుకున్నారు.

# కృతి సనన్.. వ్వాటే క్రేజీ లుక్





బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల సుందరి కృతి సనన్. ఈ అమ్మడు టాలీవుడ్ లో సూపర్ స్టార్ మహేష్ బాబుకి జోడీగా '1 నేనొక్కడినే' సినిమాతో హీరోయిన్ గా తెరంగేట్రం చేసింది. తరువాత హిందీలో టైగర్ ష్రాఫ్ తో 'హీరోపంతి' సినిమాలో నటించింది. ఈ మూవీ సక్సెస్ తో బాలీవుడ్ ఈ బ్యూటీకి వరుస అవకాశాలు వచ్చాయి. మొదటి చిత్రం తర్వాత తెలుగులో నాగ చైతన్యకి జోడీగా 'దోచేయ్' మూవీలో కృతి సనన్ నటించింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. షారుఖ్ ఖాన్ తో చేసిన 'దిల్ వాలే' సినిమా ఆమె ఫేట్ ని మార్చేసింది. ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ కావడంతో వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్ గా కృతి సనన్ మారిపోయింది. ఈ ఏడాది కృతి సనన్ కార్తీక్ ఆర్యన్ కి జోడీగా 'తెరి బాతోన్ మే ఐసా ఉలా జియా' మూవీలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ అయ్యింది. తరువాత 'క్రూ' అనే లేడీ ఒరియాంటెడ్ చిత్రంతో థియేటర్స్ లోకి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. రీసెంట్ గా ఆమె హీరోయిన్ గా నటించి ప్రొడ్యూస్ చేసిన 'దో పత్తి' అనే థ్రిల్లర్ మూవీ ఓటీటీలో రిలీజ్ అయ్యింది. దీనికి ప్రేక్షకాదరణ బాగానే వస్తోంది. ఇలా వరుస విజయాలతో బాలీవుడ్ లో ప్రస్తుతం ఈ బ్యూటీ టాప్ హీరోయిన్స్ జాబితాలో ఉంది. ఆమె హీరోయిన్ గా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో వీటికి సంబందించిన అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉందంట. ఇదిలా ఉంటే కృతి సనన్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోషూట్ లని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సిన వినోదాన్ని అందిస్తుంది. ఈమె ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తాయి. ఇన్ స్టాగ్రామ్ లో కృతి సనన్ కి ఏకంగా 58.3 మిలియన్ ర్స్ ఫాలోవఉన్నారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ తన ఇన్ స్టాగ్రామ్ లో కృతి సనన్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. బ్లూ కలర్ మోడ్రన్ అవుట్ ఫిట్ తో కృతి సనన్ ఈ ఫోటోలలో మెరిసిపోతోంది. అదిరే అందంతో కృతి సనన్ ఈ లుక్స్ తో మాయ చేస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. గ్లామర్ కి కేరాఫ్ గా కృతి సనన్ ఉందని ప్రశంసిస్తున్నారు. బ్యూటీ ప్రోడక్ట్ ప్రమోషన్స్ లో భాగంగా కృతి సనన్ ఈ ఫోటోలు దిగినట్లు తెలుస్తోంది.


# దీపావళి టైమ్ లో పూజా మేడమ్ గ్లామర్ బ్లాస్ట్



పూజా హెగ్డే తన తాజా ఫోటోషూట్ ద్వారా మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతోంది. ఈసారి ఆమె ప్రత్యేకంగా దీపావళి కోసం సరికొత్త అందాలతో పండగ వేడుకలను ప్రేక్షకులకు అందిస్తోంది. స్వచ్ఛమైన సిల్వర్ టాప్, గ్రీన్ ఎయిర్‌డ్రాప్ జ్యూవెలరీతో ఆమె లుక్ ఎంతో గ్లామరస్‌గా ఉంది. సింపుల్ కానీ క్లాసిక్ లుక్‌లో కనపడుతూ పూజా హెగ్డే అందరికీ దీపావళి స్పెషల్ గా రాబోతోందంటూ క్యాప్షన్ పెట్టి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. / పూజా కెరీర్ గురించి మాట్లాడుకుంటే, ఆమె మొదట మోడలింగ్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అందులో మంచి గుర్తింపు పొందిన తర్వాత ఆమె సినిమాల వైపు అడుగులేసింది. మొదట్లో తెలుగు, తమిళ చిత్రాలలో చిన్న చిన్న పాత్రల్లో కనిపించినా, తరువాత ఆమెకు మంచి బ్రేక్ లభించింది. అల్లు అర్జున్‌తో చేసిన "దువ్వాడ జగన్నాథం, ఆల..వైకుంఠపురములో" సినిమాలలో ఆమె అద్భుతంగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాల తర్వాత ఆమెకు తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు వచ్చింది. అదేవిధంగా, బాలీవుడ్‌లో కూడా "హౌస్‌ఫుల్ 4", "మొహంజోదారో" వంటి సినిమాల ద్వారా తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్" సినిమాలో ఆమె పాత్రకుగానూ మంచి ప్రశంసలు అందుకున్న పూజా, త్వరలోనే ప్రభాస్‌తో కలిసి "రాధే శ్యామ్" చిత్రంలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె భారతీయ చిత్ర పరిశ్రమలో ఉన్న బిజీ హీరోయిన్‌లలో ఒకరుగా కొనసాగుతూ, సోషల్ మీడియాలో తన గ్లామర్ పిక్స్ ద్వారా ఫ్యాన్స్‌తో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటోంది. ఆమె పోస్ట్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలో క్యూట్ లుక్స్ తో, ప్రత్యేకమైన డ్రెస్సింగ్, తన చిరునవ్వుతో అందర్నీ కట్టిపడేసేలా ఉంది. మొత్తానికి, ఫ్యాషన్ మరియు అందంతోనే కాకుండా, తన నటనతోనూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటున్న పూజా హెగ్డే, ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఉన్న అగ్ర హీరోలతో బిజీబిజీగా సినిమాలు చేస్తూ కొనసాగుతోంది.



# పింక్ లెహంగాలో తమన్నా గ్లామర్ మంత్రం



పింక్ కలర్ లెహంగాలో తమన్నా గ్లామర్ ఫుల్ లుక్ లో కనువిందు చేసింది. ప్రముఖ డిజైనర్లు అబూ జానీ-సందీప్ ఖోస్లా డిజైన్ చేసిన ఈ కాస్ట్యూమ్ లో ఆమె మరింత మెరుస్తోంది. దీపావళి కానుకగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పిక్స్ షేర్ చేసిన తమన్నా, అభిమానుల కోసం ఒక ప్రత్యేకమైన 'ఫుల్‌ఝూది' అని క్యాప్షన్ తో పేర్కొంది. పింక్ చీర, బ్లౌజ్ లో తమన్నా ఆకర్షణీయమైన సొగసుతో యువతరాన్ని మంత్ర ముగ్ధుల్ని చేసింది. తమన్నా కెరీర్ విషయానికొస్తే, ఆమె తన సినీ ప్రస్థానాన్ని 2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా' అనే బాలీవుడ్ చిత్రంతో ప్రారంభించింది. తెలుగులో 'శ్రీ' చిత్రంతో ఆమె టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. కానీ ఆమెకు పెద్ద గుర్తింపు వచ్చిన చిత్రం 'హ్యాపీ డేస్'. అప్పటి నుంచి తమన్నా టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. '100% లవ్', 'బాహుబలి', 'ఎఫ్2', 'సైరా' వంటి సూపర్‌హిట్ చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు చేరువైంది. తాజాగా ఈ ఫోటో షూట్ లో తమన్నా తన అప్‌డేట్‌లను అభిమానులతో పంచుకుంటూ, తన డిజైనర్ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణను ప్రదర్శిస్తోంది. ఈ ఫోటోలలో ఆమె తన అందాన్ని మాత్రమే కాకుండా, తనలోని నమ్మకాన్ని కూడా ప్రతిబింబిస్తోంది. సాంప్రదాయ, ఆధునికత మేళవింపుతో అభిమానుల మనసులు దోచుకుంటున్న ఈ



లుక్ లో తమన్నా డీప్ పింక్ డ్రెస్సులో యాక్సెసరీస్ తో కలిసి మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం తమన్నా పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. వెబ్ సిరీస్, పాన్ ఇండియా సినిమాల తో పాటు ఆమెకు బ్లాక్ బస్టర్ హిట్స్ కూడా లభించాయి. ఇటీవల తమన్నా స్పెషల్ సాంగ్స్ తో కూడా ఆకట్టుకుంటోంది. స్త్రీ 2లో కూడా ఒక సాంగ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఓదెలా 2 సినిమాలో అఘోరా పాత్రలో నటిస్తోంది. ఇక ఆమెలేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు లైక్స్, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).